




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
7-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 238

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## కేరళ సీఎం పదవిరేసులో ముగ్గురు!

వీడీ సతీశన్‌కు అత్యధిక అవకాశాలు

తాను సీఎం రేసులో ఉన్నానని ధీమాగా చెప్పిన రమేశ్ చెన్నితల

అధిష్ఠానం మెప్పు పొందిన కేసీ వేణుగోపాల్‌కూ చాన్స్

2లో



## 9న బెంగాల్‌లో బీజేపీ తొలి సర్కారు

హాజరుకానున్న ప్రధాని మోదీ

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

2లో



రైతులను వంచించిన రేవంత్, రాహుల్

రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు

కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం

బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం

రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు

వరంగల్,మే: రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు.



## అధికారం దక్కలేదనే కేటీఆర్ ఆక్రోశం

ప్రజలు అసహ్యించుకునేలా ఆయన వ్యాఖ్యలు

రైతు పేరుతో రాజకీయ డ్రామా..బీఆర్ఎస్ అసలు రంగు బయటపడింది

రైతు సంగ్రామ సదస్సు కాదు... బీఆర్ఎస్ ఆక్రోశ సభ: మంత్రి పొంగులేటి

## ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

విధులకు ఎగ్గొట్టగా గైర్హాజరు

51 మందిపై వేటు వేసిన ప్రభుత్వం

క్రమశిక్షణా రాహిత్యాన్ని ఉపేక్షించేది లేదన్న మంత్రి సత్యకుమార్

## మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపండి

- ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉండాలి
- ఎయిర్‌పోర్ట్--ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్--3 కింద చేపట్టండి
- ఇప్పటికే డీపీఆర్ సమర్పించామని వెల్లడి
- కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి



న్యూఢిల్లీ: హైదరాబాద్ మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్--2 సమగ్ర ప్రణాళికను

## రైతులకు వేగంగా విత్తన సరఫరా చేయాలి

మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్

పంటలకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం

వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష

ఈ ఏడాది మే 15 నుంచే రైతులకు సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని





## దేశానికి 'కూల్ క్యాపిటల్'గా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

శ్రీసిటీలో ఇప్పటివరకు 70,000 ఉద్యోగాలు, వాటిలో 50శాతం మహిళలకే వచ్చాయని వ్యాఖ్య

2028 నాటికి దేశంలోని 80శాతం ఏసీలు ఏపీలోనే తయారీ లక్ష్యమన్న మంత్రి

యువత కోసం మే చివరిలో 'నైపుణ్యం' పేరుతో ఏఐ ఆధారిత స్కిల్ పోర్టల్

రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి

2లో

# 'తమిళనాట' సస్పెన్స్ థ్రిల్లర్

గంట గంటకూ మారిన రాజకీయ సమీకరణలు

విజయ్‌కు సీఎం కుర్చీ దక్కకుండా ద్రవిడ పార్టీల అనూహ్య ఎత్తుగడ !

బద్ధవ్యతిరేక డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పొత్తు !!

అంతా వట్టిమాటలే అంటూ కొట్టేసిన ప్రధాన పార్టీలు



చెన్నై: వందకు పైగా స్థానాల్లో గెలిచిన టీవీకే చీఫ్ విజయ్ మరో డజనుమంది ఎమ్మెల్యేల మద్దతుతో ఖచ్చితంగా సీఎం కుర్చీపై కూర్చుంటారని అంతా భావిస్తున్న వేళ తమిళనాట పెను సంచలనాల పర్వానికి తెరలేచింది. గంట గంటకూ ఊహించని మలుపులతో అధికార పీఠం చివరికి ఎవరి పరమవుతుందో ఎవరూ చెప్పలేని అనూహ్య పరిస్థితి ఏర్పడింది. కలలో కూడా ఊహించనట్లుగా బద్ధ వ్యతిరేక డీఎంకే, అన్నాడీఎంకేలు ఏకమైపోయి సీఎం కుర్చీని తన్నుకుపోతాయన్న వార్త ఇప్పుడు యావత్ తమిళనాట సంచలనం సృష్టిస్తోంది. బయటి ఎమ్మెల్యేల మద్దతుతో ఎలాగోలా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయొచ్చని గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు ఊహించని పరిణామాలు ఒకదాని వెంట మరోటి వచ్చిపడి ఊపిరాడనివ్వట్లేవు. అధికారమే పరమావధిగా మీ రెండు పార్టీలు పొత్తు పెట్టుకోబోతున్నాయా అన్న ప్రశ్నకు డీఎంకే, అన్నాడీఎంకేలు 'లేదు'అనే సమాధానిస్తున్నాయి. కానీ రహస్యంగా రెండు పార్టీల మధ్య విస్తతస్థాయిలో మంతనాలు జరుగుతున్నాయని తమిళనాడు మీడియాలో వార్తలు షికార్లుచేస్తున్నాయి. డీఎంకే, అన్నాడీఎంకే ఉమ్మడిగా వచ్చి ప్రభుత్వం ఏర్పాటుచేస్తామంటే గవర్నర్ అర్లేకర్ సరేనంటారా

# కేరళ సీఎం పదవిరేసులో ముగ్గురు!

(మొదటి పేజీ తరువాయి)

లెఫ్ట్ కూటమి పరిపాలనా కోటగోడలను బద్దలుకొడుతూ పదేళ్ల తర్వాత కేరళలో అధికారపీఠాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎట్టకేలకు కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధంచేసుకుంది. అయితే రాష్ట్రపరిపాలనా రథాన్ని ముందుండి నడిపించే రథసారథి ఎవరనే చర్చ ఇప్పుడు మొదలైంది. గతంలో కేరళ రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షనేతగా ఉండి సీఎం పినరయి విజయన్ ప్రభుత్వ వైఫల్యాలను విజయవంతంగా ఎండగట్టిన వీడీ సతీశన్‌కు సీఎం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఊహాగానాలు ఎక్కువయ్యాయి. దఅయితే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీకి అత్యంత సన్నిహిత నేతగా మెలుగుతున్న కేసీ వేణుగోపాల్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చునే ఆస్కారముందని కాంగ్రెస్ శ్రేణుల్లో పెద్ద చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేశ్ చెన్నితల సైతం సీఎం రేసులో ముందుకు దూసుకుపోతున్నారని కేరళ మీడియా కోడైకూస్తోంది. పార్టీ నేతలందర్నీ సమన్వయం చేసే సత్తా, పరిపాలనా అనుభవం, ఢిల్లీలో మాట నెగ్గించుకురాగల పరపతి ఉన్న నేతకే సీఎం పదవి దక్కే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఈ ముగ్గురిలో ఎవరిని సీఎం పదవి వరిస్తుందనేది కేరళలో చర్చనీయాంశమైంది. ఈ ముగ్గురు కీలకనేతల గురించి క్లుప్తంగా..

# 9న బెంగాల్‌లో బీజేపీ తొలి సర్కారు

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ యవనికపై భారతీయ జనతా పార్టీ తన తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. మే 9న కోల్‌కతాలోని చారిత్రక 'బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్'వేదికగా, నవ శకానికి నాంది పలుకుతూ కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. మే 9న ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. బెంగాల్ సాంస్కృతిక అస్తిత్వానికి నిదర్శనమైన రవీంద్రనాథ్ టాగోర్ జయంతి (మే 9 -- 25వ వైశాఖం) రోజు ప్రమాణ స్వీకారం జరగనుండటం విశేషం. తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే సస్పెన్స్ ఇంకా వీడలేదు. సువేందు అధికారి పేరు ప్రధానంగా వినిపిస్తుండగా, సమిక భట్టాచార్య, సుకాంత మజుందార్, స్వపన్ దాస్‌గుప్తాల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. 'భూమిపుత్రుడి'కే పట్టాభిషేకం చేయాలన్నది బీజేపీ కేంద్ర నాయకత్వం ఆలోచనగా కనిపిస్తోంది. సుమారు 250 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన, కోల్‌కతా నడి'డ్డున ఉన్న 'రైటర్స్ బిల్డింగ్స్'తిరిగి రాష్ట్ర సచివాలయంగా రూపుదిద్దుకోనుంది. మమతా బెనర్జీ హయాంలో హూగ్లీ నది అవతలి ఒడ్డున నిర్మించిన 'నబన్నా'నుంచి పరిపాలన సాగగా, ఇప్పుడు అధికార పగ్గాలు చేపట్టిన బీజేపీ ప్రభుత్వం, తిరిగి పాత సచివాలయం నుంచే పాలన అందించాలని నిర్ణయించింది. రైటర్స్ బిల్డింగ్స్‌లో మరమ్మతులు పూర్తయ్యే వరకు, కొత్త ముఖ్యమంత్రి అసెంబ్లీ ఆవరణలోని 'అనెక్స్ బిల్డింగ్'నుంచి పాలనను నిర్వహించే అవకాశం ఉంది.

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

(మొదటి పేజీ తరువాయి)

కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు.

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

అమరావతి: ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్న వైద్యుల పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యాన్ని ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ప్రకటించారు. శాశ్వత ఉద్వాసనకు గురైన 51 మందిలో బోధనాసుపత్రులకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు 8 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 41 మంది, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. వీరితో పాటు మరో ముగ్గురు ప్రొఫెసర్లపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తొలగించిన వారిలో కొందరు ఏడేళ్ల నుంచి, మరికొందరు ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉంటూ సొంత వ్యాపకాలు సాగిస్తున్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్-1964 ప్రకారం ఏడాదికి మించి విధులకు గైర్హాజరైతే రాజీనామా చేసినట్లుగానే పరిగణించే అధికారం ప్రభుత్వానికి ఉంది. నిబంధనల మేరకు వీరికి ముందస్తుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ ఇవ్వడానికి తగిన సమయం ఇచ్చినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలోపు గైర్హాజరీలో ఉన్న మరో 33 మంది వైద్యులు ఇందులో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఛార్జిమెమోలు జారీ చేశారు.

# దేశానికి 'కూల్ క్యాపిటల్'గా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

ఏపీని దేశంలోనే కీలక పారిశ్రామిక హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని, త్వరలోనే రాష్ట్రాన్ని 'భారతదేశపు కూల్ క్యాపిటల్'గా తీర్చిదిద్దుతామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ప్రముఖ ఏసీ తయారీ సంస్థ 'క్యారియర్' యూనిట్ ఏర్పాటుకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2028 నాటికి భారతదేశానికి అవసరమైన 80 శాతం ఎయిర్ కండిషనర్లను (ఏసీ) ఏపీలోనే తయారు చేసే స్థాయికి ఎదుగుతామని ధీమా వ్యక్తం చేశారు.శ్రీసిటీ సాధించిన ప్రగతిని వివరిస్తూ... "సుమారు 8,500 ఎకరాల్లో విస్తరించి ఉన్న శ్రీసిటీలో 31 దేశాలకు చెందిన 250 కంపెనీలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇక్కడి నుంచి ఏటా 6 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఎగుమతులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 70,000 ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. అందులో 50 శాతం ఉద్యోగాలు మహిళలకు దక్కడం ఎంతో సంతోషాన్నిచ్చే విషయం" అని లోకేశ్ తెలిపారు. ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్ నుంచి ఫుడ్ ప్రాసెసింగ్ వరకు విభిన్న రంగాల్లో శ్రీసిటీ 'మేక్ ఇన్ ఇండియా', 'మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్'కు ప్రతీకగా నిలుస్తోందని, క్యారియర్ రాకతో ఈ ప్రగతి ప్రస్థానంలో మరో మైలురాయి చేరిందని ఆయన పేర్కొన్నారు. ఏపీని ఏసీ తయారీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంపై మాట్లాడుతూ.. "ఇప్పటికే 9 ప్రముఖ ఏసీ తయారీ కంపెనీలు, 30కి పైగా అనుబంధ పరిశ్రమలు ఇక్కడ ఉన్నాయి. ఈ ఎకోసిస్టమ్‌లో సుమారు రూ. 12,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 2027 నాటికి దేశంలోని 60% ఏసీలను ఇక్కడే తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పుడు క్యారియర్ రాకతో 2028 నాటికి 80% లక్ష్యాన్ని చేరుకుంటాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి క్లస్టర్ ఆధారిత వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు మంత్రి వివరించారు. "భవిష్యత్తు మొత్తం ఎకోసిస్టమ్స్, క్లస్టర్లదే. ఒక ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకులు, పరికరాల నుంచి పూర్తిస్థాయి తయారీ వరకు ఒకేచోట ఉండేలా వర్టికల్ ఇంటిగ్రేషన్‌తో పాటు, మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ వంటి అంశాలతో హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌పైనా దృష్టి సారించాం" అని అన్నారు.

# అధికారం దక్కలేదనే
# కేటీఆర్ ఆక్రోశం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: భవిష్యత్‌లో కూడా అధికారం దక్కదనే భయంతోనే కేటీఆర్ తీవ్ర నిరాశ, అసహనంలో తెలంగాణ ప్రజానీకం అసహ్యించుకునేలా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు రాజకీయ మైలేజీ కోసం మాటల దాడులకు దిగడం వారి నిస్సహాయతకు నిదర్శనమని మంత్రి విమర్శించారు. వరంగల్‌లో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రైతు సంక్షేమంపై చింత కాదు..పూర్తిగా రాజకీయ నిరాశ, ఆక్రోశానికి ప్రతిబింబమని ఘాటుగా వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై, వారిపై ఈగ వాలనివ్వకుండా కాపాడుతూం అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే ప్రయత్నం..బీఆర్ఎస్ అసలు రాజకీయ స్వరూపాన్ని బయటపెడుతోందని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. వరంగల్‌లో నిర్వహించిన సభ రైతు సంగ్రామ సదస్సుగా చెప్పడం పూర్తిగా అసత్యమని, అది బీఆర్ఎస్ ఆక్రోశ సభ మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు. ఆ సమావేశానికి రైతులు రాలేదని కేవలం పార్టీ కార్యకర్తలే హాజరయ్యారని విమర్శించారు. రైతుల ప్రాణాలతో ఆటలాడినవారే ఇప్పుడు రైతు మిత్రులమంటూ మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంటల బీమా ఎత్తివేసి, వరదలు--వర్షాలతో నష్టపోయిన రైతులకు ఒక్క పైసా పరిహారం ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసి అప్పుల బారినుంచి బయటపడే అవకాశం లేకుండా చేసిందే బీఆర్ఎస్ అని మండిపడ్డారు. అందుకే రైతులే వారిని అధికారానికి దూరం చేశారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతు సంక్షేమంలో చరిత్ర సృష్టిస్తోందన్నారు. పంట నష్ట పరిహారం కింద ఎకరాకు రూ.10 వేల చొప్పున సాయం అందిస్తున్నామని, నెలకు సగటున రూ.5,500 కోట్లకు పైగా రైతుల కోసం ఖర్చు చేస్తున్నామని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నెలకు రూ.2,533 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. రెండేళ్లలోనే రైతుల కోసం లక్షా 5 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి, రైతు భరోసా, రుణమాఫీ, బీమా వంటి పథకాలతో రైతులకు నిజమైన అండగా నిలిచామని పేర్కొన్నారు. రైతు పేరుతో రాజకీయాలు చేసే రోజులు ముగిశాయని, తెలంగాణ రైతులు నిజాన్ని గుర్తించి తగిన సమాధానం ఇస్తారని మంత్రి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని హామీలను నెరవేర్చిందన్నారు.

# 'తమిళనాట' సస్పెన్స్ థ్రిల్లర్

(మొదటి పేజీ తరువాయి)

లేదంటే అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే పార్టీకే తొలి ప్రాధాన్యత ఇస్తానంటారా? అనే విషయంలో ఎలాంటి స్పష్టత లేదు. ఇలాంటి సందిగ్ధావస్థలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు అనే అంశంపై స్పష్టత కోసం న్యాయ నిపుణులతో గవర్నర్ సమావేశమయ్యారు. న్యాయ నిపుణులను లోక్ భవన్‌కు పిలిపించి, సుదీర్ఘంగా చర్చలు జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాత్రి పదిన్నరగంటలదాకా ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది.

**ద్రవిడ పార్టీల మధ్య కుదరని సయోధ్య!**

విజయ్ పార్టీకి అధికారం దక్కకుండా చేయడమే లక్ష్యంగా ద్రవిడ పార్టీలు రహస్య చర్చలు జరిపాయని మీడియాలో వార్తలొచ్చాయి. డీఎంకే, అన్నాడీఎంకే ప్రతినిధుల బృందాలు లోతైన చర్చలు జరిపాయని తెలుస్తోంది. తాము ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని అన్నాడీఎంకే ఆఫర్ చేయగా అందుకు డీఎంకే సమ్మతి తెలిపిందని, కానీ బయటి నుంచి మద్దతు ఇస్తామని డీఎంకే వెల్లడించినట్లు వార్తలొచ్చాయి. ప్రభుత్వంలో చేరితే ఎంకే స్టాలిన్ తనయుడు ఉదయనిధికి ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తామని అన్నాడీఎంకే ఆఫర్‌చేసినట్లు తెలుస్తోంది. అందుకే ససేమిరా ఒప్పుకోబోమని, తప్పదనుకుంటే ప్రతిపక్షంలోనే కూర్చుంటామని డీఎంకే తెగేసి చెప్పడంతో అర్ధంతరంగా చర్చలు ముగిశాయని వార్తలొచ్చాయి.

**118 మంది మద్దతుతో వస్తే చూస్తాం: గవర్నర్**

అంతకుముందు బుధవారం ఉదయం నుంచి తమిళనాట పలు నాటకీయ పరిణామాలు సంభవించాయి. మంగళవారం రాత్రే మీకు మద్దతిస్తామని కాంగ్రెస్ ప్రకటించిన నేపథ్యంలో ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల పేర్లను జతచేసి టీవీకే చీఫ్ విజయ్ తన కీలక పార్టీ నేతలతో కలిసి బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు లోక్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిశారు. విజయ్ వెంట టీవీకే ముఖ్యనేతలు బస్సీ ఎన్ ఆనంద్, ఆధవ్ అర్జున, కేఏ సెంగొట్టయాన్, సీటీ నిర్మల్‌కుమార్ తదితరులు ఉన్నారు. టీవీకే పార్టీలో 108 మంది ఎమ్మెల్యేలున్నా విజయ్ రెండుచోట్ల గెలవడంతో ఆ సంఖ్య 107కు తగ్గింది. వీళ్లకు కాంగ్రెస్‌లోని ఐదుగురి పేర్లను జతచేసి మొత్తం 112 పేర్లజాబితాను గవర్నర్‌కు విజయ్ సమర్?పించి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. అందుకు గవర్నర్ సమ్మతి తెలపలేదు. 118 మంది ఎమ్మెల్యేలతో స్పష్టమైన మెజార్టీ వచ్చాక తిరిగి తన వద్దకు రావాలని విజయ్‌కు గవర్నర్ సూచించారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించారు. దీంతో నిరాశతో విజయ్ వెనుతిరిగారు. ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించలేదన్న వార్త తెలీగానే అప్పటిదాకా ప్రమాణస్వీకారం కోసం స్టేడియంలో జరుగుతున్న సన్నాహక ఏర్పాట్లు హఠాత్తుగా ఆగిపోయాయి. అయితే కాంగ్రెస్‌కుతోడుగా అన్నాడీఎంకే సైతం టీవీకేకు మద్దతు పలకనుందనే వార్త వెనువెంటనే చక్కర్లు కొట్టింది. దీనిని అన్నాడీఎంకే కొట్టిపారేసింది. "ఇది పూర్తిగా అబద్ధం. ఏ రకంగా చూసినా మేం విజయ్ పార్టీకి మద్దతు ఇవ్వబోం. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె.పళనిస్వామి ఆదేశానుసారమే మా 47 మంది ఎమ్మెల్యేలు నడుచుకుంటారు"అని పార్టీ డెప్యూటీ జనరల్ సెక్రటరీ కేపీ మునుస్వామి స్పష్టంచేశారు.

# రైతులకు వేగంగా విత్తన సరఫరా చేయాలి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో బుధవారం రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ తదితర పంటల కొనుగోళ్లపై ముఖ్యమంత్రి వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి కె. అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు దక్కేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.మరిన్ని పంటలను ప్రకృతి సేద్యం విధానంలో సాగు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సేంద్రీయ సాగుకు కంపోస్టు ఎరువును సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి వస్తుందని అధికారులు వివరించారు. మొక్క జొన్న సహా ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు.మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. అరటి, ఆయిల్ పామ్, మిర్చి, కోకో లాంటి పంటలకు సంబంధించి ధరల సమస్య లేదని రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీజన్ కంటే ముందే రాష్ట్రంలోని నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వచ్చే పంట సీజన్ కు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నాఫెడ్ నుంచి మినుములు ఇతర వాణిజ్య పంటల్ని కొనుగోలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. పీఎండీఎస్ పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకం పై కేంద్రంతో మాట్లాడాలని వారికి సూచించారు. మదనపల్లె లో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి అన్నారు.

# మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపండి

రూపొందించి ఇప్పటికే డీపీఆర్‌ను సమర్పించినట్లు తెలిపారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్--2, ఫేజ్--3పై చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను విస్తరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫేజ్--2, ఫేజ్--3 విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశంతో మెట్రో ఫేజ్--1ను ఎల్‌అండ్‌టీ ఎంఆర్‌హెచ్ఎల్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని వివరించారు. ఈ నేపథ్యంలో ఫేజ్--2ను భారత ప్రభుత్వం -- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ -- భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్--3గా చేపట్టాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దీనికి సంబంధించిన డీపీఆర్‌ను కూడా ఇప్పటికే సమర్పించామని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్వీఎస్ రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్‌కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా కేరళలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చిన ఆయన విమానాశ్రయంలో విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు స్పందించారు. 'కేరళలో కాంగ్రెస్ విజయం సాధించింది. అక్కడ రాహుల్, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు నరేంద్ర మోదీ, అమిత్‌షాలను ఓడించారు. వాళ్లకు అక్కడ ఒక్క స్థానం మాత్రమే దక్కింది. అదీ వాళ్ల పనితీరు..'అంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు.



# ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో
# రైతు వారోత్సవాలు

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివనందం, వైస్ చైర్మన్ రాజశేఖర్.

13 కోట్లతో పెండింగ్ నిర్మాణాలకు పునఃప్రారంభం

ఆరు నెలల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశం



**పటాన్చెరు, మే 6,ప్రభాత సూర్య :** పటాన్‌చెరు ప్రాంతంలోని వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి దిశగా కీలక అడుగు పడింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులకు కొత్త ఊపు వచ్చింది. సుమారు 13 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. చైర్మన్ శివనందం మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ నాయకత్వం నిర్మాణ పనులను పునఃప్రారంభించింది. ఈ సందర్భంగా మార్కెట్ బాధ్యులు మాట్లాడుతూ, ఇంతకాలంగా నిలిచిపోయిన పనులు ఇకపై ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.చెర్మన్ శివనందం మరియు వైస్ చైర్మన్ రాజశేఖర్, ముఖ్యంగా వ్యాపారులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అన్ని వసతులను సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధి పనులు పూర్తయితే రైతులకు సరుకుల అమ్మకాల్లో సౌలభ్యం కలగడమే కాకుండా, వ్యాపార కార్యకలాపాలు మరింత సజావుగా సాగుతాయని అభిప్రాయం వ్యక్తమైంది. నిర్మాణ పనుల బాధ్యత వహిస్తున్న కాంట్రాక్టర్‌కు స్పష్టమైన గడువు విధిస్తూ, ఆరు నెలల్లోపు అన్ని పనులను పూర్తి చేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు.చైర్మన్ శివనందం పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశను పర్యవేక్షిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కు సంబంధించిన వివిధ విభాగాల ప్రతినిధులు, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు. అభివృద్ధి పనులు పూర్తి అయితే మార్కెట్ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, ప్రాంతీయ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు, ఈకార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ లు సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కల ఇందిరమ్మ ఇల్లు

## సొత్తింటి లోనే ఉండాలి మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు....



**ప్రభాత సూర్య చండూర్:** మున్సిపాలిటీలోని లకినేనిగూడెం 3వ వార్డుకు చెందిన పాశం యాదిరెడ్డి గారి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమము చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల సొంత ఇంటికాలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు ఈకాంగ్రెస్ కల ఇందిరమ్మ ఇల్లు సొత్తింటి లోనే ఉండాలి మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోటి శ్రీనివాసులు.... ప్రభాత సూర్య చండూర్... మున్సిపాలిటీలోని లకినేనిగూడెం 3వ వార్డుకు చెందిన పాశం యాదిరెడ్డి గారి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమము చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల సొంత ఇంటికాలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు ఈ సందర్భంగా పాశం యాదగిరి రెడ్డి దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి గృహ ప్రవేశ కార్యక్రమముకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్ కో-ఆప్షన్ సభ్యులు గౌరవ కల్లెట్ల చంద్రకళమారయ్య, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మవెంకన్న, షేక్ సలీమా షరీఫ్ గార్లు, వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, బి. సాయిరాం మరియు బిల్ కలెక్టర్ జి. రమేష్ పాల్గొనడం జరిగింది. కమీషనర్ పురపాలక సంఘం - చండూరు సందర్భంగా పాశం యాదగిరి రెడ్డి దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి గృహ ప్రవేశ కార్యక్రమముకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్ కో-ఆప్షన్ సభ్యులు గౌరవ కల్లెట్ల చంద్రకళమారయ్య, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మవెంకన్న, షేక్ సలీమా షరీఫ్ గార్లు, వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, బి. సాయిరాం మరియు బిల్ కలెక్టర్ జి. రమేష్ పాల్గొనడం జరిగింది.

**కమీషనర్**

**పురపాలక సంఘం - చండూరు**

## రాష్ట్ర భట్టరాజు సంఘం కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్ గా చక్రహరి బాలరాజు నియామకం



**కుత్బుల్లాపూర్, మే 06 (ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర భట్టారాజ సంఘం కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు,సంఘ పెద్దలు చక్రహరి బాలరాజు నియమితులయ్యారు.ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు అయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా భట్టరాజ సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన చక్రహరి బాలరాజు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఎంతో నమ్మకంతో అప్పజెప్పిన ఈ పదవీ బాధ్యతలు మరింత బాధ్యతను పెంచాయని పార్టీ పటిష్టతకు,సంఘ అభ్యున్నతికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,కాంగ్రెస్ ఇంచార్జి కొలను హనుమంత్ రెడ్డి,అగ్రనేతలకు సంఘం గౌరవాధ్యక్షులు కూరపాటి భూపతి రాజు,రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు,ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు,మేడ్చల్ జిల్లా భట్టరాజ సంఘం అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు,ప్రధాన కార్యదర్శి లోలభట్టు కృష్ణంరాజు,కోశాధికారి చక్రహరి శ్రీనివాస్ రాజు,జిల్లా బాధ్యులు చక్రాల రేవతి నంద్,తంగెళ్ల రాధాకృష్ణ భట్,ఎస్.పాపారాజు కూరపాటి శ్రీ రామరాజు,సరస్వతి నరేందర్ రాజు,కాంచనపల్లి శ్రీకాంత్ రాజు,కార్యవర్గ సభ్యులు, యావత్ కుల బంధువులందరి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపడం తోపాటు చక్రహరి బాలరాజుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మునుగోడు నియోజకవర్గం కి దేవుడు...మా రాజన్న

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి రుణపడి ఉంటా...

### బాధితుని తండ్రి మహమ్మద్ నజీర్



**ప్రభాత సూర్య చండూరు:** మున్సిపాలిటీకి చెందిన మహమ్మద్ నజీర్ కుమారుడు అయాన్ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్స కోసం చండూరు కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి తెలియపరచగా, బాధితుడికి ఎమ్మెల్యే 2,50,000/- రూపాయల ఎల్ఓసిని మంజూరు చేపించారు. అట్టి చెక్కును బుధవారం నాడు చండూరు మున్సిపాలిటీ అతిథి గృహం నందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అయాన్ తండ్రి నజీర్ కు అందించారు. బాధితుని తండ్రి అయిన మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ నాకు ఉన్న ఇద్దరు పిల్లలు అనారోగ్యంతో ఉన్నారని, గత నెల 20వ తేదీన మా అమ్మాయికి 2,50,000/- రూపాయలను అందించారని, ఈరోజు మళ్లీ మా బాబుకు 2,50,000/- రూపాయల ఎల్ఓసిని అందించారని, మొత్తం 2,50,000/- రూపాయల ఎల్ఓసి ని 15 రోజుల వ్యవధిలో అందించి మా పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతున్న దేవుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అని,మా కుటుంబం ఎప్పుడు ఆయనకు రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, కల్మికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, బుషిపాక వాసు, కో ఆప్షన్స్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, షరీఫ్, మోగుదాల వెంకన్న, భీమనపల్లి శేఖర్, పున్న ధర్మేందర్, పన్నాల లింగయ్య,భూతరాజు వేణు, ఐతరాజు మల్లేష్, పున్న సైదులు, నల్ల సత్యనారాయణ, గజ్జల కృష్ణారెడ్డి, లతీఫ్, కిరణ్, బోడ వెంకటేశం, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## చిరుమర్తి గ్రామంలో సంఘ బంధం కార్యాలయం నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ప్రభాత సూర్య మాడుగులపల్లి (మే 06) ప్రతినిధి:** మాడుగుల పల్లి మండలం చిరుమర్తి గ్రామంలో నూతన సిసి రోడ్లు నూతన సంఘ బంధం కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.చిరుమర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ కూరెళ్ళ నాగమణి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లోజు ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన సంఘ బంధం భవన నిర్మాణ పనులకు మరియు సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించి గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో 10 లక్షల రు నూతన సంఘ బంధం భవనము నిర్మాణ పనులకు శంకుస్థాపన జరుగుతుంది. గ్రామ శివారులోని బ్రిడ్జిని అనుకో ని ఉన్న కొండ రమణ ఇంటిదగ్గరకు వెళ్ళుటకు సిసి రోడ్డు నిర్మాణం 5 లక్షల తో పాటి మీది బజార్ 5 లక్షలతో డంపింగ్ యార్డ్ కు వెళ్ళు దారిలో 5 లక్షల తో నిర్మించడం కొరకు కుస్తాపన చేయడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కూరెల్ల నాగమణి గ్రామ కార్యదర్శి స్వామి సంఘ బంధం అధ్యక్షురాలు కొండా సావిత్రమ్మ ఉపసర్పంచ్ నాతాల కరుణాకర్ రెడ్డి వార్డు మెంబర్లు కొండ ఎల్లమ్మ నక్కల లావణ్య తాళ్లపల్లి సత్యనారాయణ మాజీ ఉప సర్పంచ్ మోదుగు రామిరెడ్డి మాజీ వార్డ్ మెంబర్ వద్ది రామకృష్ణ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లోజు ప్రసాద్ వివో పతాని సైదులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఇట్టి పనులను త్వరలో పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్గొండ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేత...



**ప్రభాత సూర్య చండూర్ :** మున్సిపాలిటీలోని ఆర్టీసీ బస్టాండుకు ప్రతిరోజు అనేక బస్సులు తిరుగుతుంటాయని, అందులో కొన్ని బస్సులు నల్గొండ నుండి చండూరుకు వచ్చే లోకల్ బస్సులు చండూరు బస్టాండ్ లోనే ప్రయాణికులను దింపుతున్నాయని, చండూరు బస్టాండ్ టౌన్ కు దూరంగా ఉంటుందని, కావున ప్రయాణికులకు ఇబ్బంది అవుతుందని, లోకల్ బస్సులన్నీ చండూరు వాటర్ ట్యాంక్ దగ్గరికి వచ్చి దింపాలని మరియు ఉదయం నల్లగొండకు వెళ్లే బస్సులు వాటర్ ట్యాంక్ దగ్గరకు వచ్చి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లాలని నల్గొండ డిపో మేనేజర్ రమణకు చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించిన నల్లగొండ డిపో మేనేజర్ రమణ రెండు రోజుల్లోనే మీ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ వెంట కౌన్సిలర్లు కటకం రమేష్, బుషిపాక వాసు, కో ఆప్షన్ మెంబర్ కల్లెట్ల చంద్రకళ మారయ్య, గజ్జల కృష్ణారెడ్డి, బోడ. విజయ్ తదితరులు ఉన్నారు.

## జనాభా గణన సిబ్బందికి గణన సామాగ్రి అందజేత




**మిర్యాలగూడ మే 6:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మండల పరిధిలో జనాభా గణనలో భాగంగా గృహ గణన -2026 లో భాగంగా సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు గణన సామాగ్రిని తహసీల్దార్ పి. శ్రీనివాస్ బుధవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో గృహ వివరాలు సేకరణ నమోదుకై 20 మంది సూపర్వైజర్లు, 120 మంది ఎన్యూమరేటర్లను నియమించినట్లు ఆయన తెలిపారు. 157 హౌజ్ బ్లాకులుగా ఏర్పాటు చేసి ఆయా బ్లాకుల్లో ఎన్యూమరేటర్లను ఏర్పాటు చేసి ముందు గృహ గణన చేసిన అనంతరం జనాభా గణన ఉంటుందన్నారు. ప్రతి ఆవాసాన్ని సందర్శించి గణన చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సహాయ గణాంక అధికారి పి.రవీందర్ రెడ్డి ఉన్నారు.



## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకం...అభినందనల వెల్లువ

**మేడ్చల్ - మల్కాజ్ గిరి, మే 06 (ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియమితులవడం ఆనందదాయకమైన విషయం. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు, మార్క్‌ఫెడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌గా సేవలందించిన స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన తనయుడు శ్రీరామ్ చక్రవర్తి ఈ కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల మున్నూరు కాపు సమాజంలో హర్షాతిరేకం వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు పార్టీ పట్ల అంకితభావం, ప్రజలతో మమేకమై పనిచేసే తత్వం, సామాజిక సేవ పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ఈ పదవికి ఆయన ఎంపిక కావడం విశేషం. మున్నూరు కాపు సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన మరింత కృషి చేస్తారనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శుభ సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## అమరుల త్యాగాలు వృధా కావు

**దోపిడీ , అసమానతలు లేని రాజ్యం కమ్యూనిస్టు తోనే సాధ్యం**

**మాలి జనార్దన్ రెడ్డి ,మాలి పురుషోత్తం రెడ్డి వర్ధంతి సభలో జూలకంటి**

**వేములపల్లి మే06 ప్రభాత సూర్య న్యూస్:** అమరులు త్యాగాలు ఎన్నడూ వృధా కావు అని దోపిడి అసమానతలు లేని రాజ్యం కమ్యూనిస్టు తోనే సాధ్యమని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మొలక పట్నం గ్రామంలో సిపిఎం సీనియర్ జిల్లా నాయకులు మాలి జనార్దన్ రెడ్డి 21వ వర్ధంతి, మాజీ జెడ్పిటిసి మాలి పురుషోత్తం రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాలి జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయులుగా పని చేస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి అన్నారు . ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి కమ్యూనిస్టులో ఉంటూ ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. మాలి పురుషోత్తం రెడ్డి ఎన్నో సంవత్సరాలు మండలంలో ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజల పక్షాన రైతుల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేశారన్నారు ఆయన లేని లోటు నియోజకవర్గ వ్యాప్తంగా కనిపిస్తుందన్నారు ఇరువురు సమ సమాజం రావాలని, స్వేచ్ఛగా బ్రతికే వ్యవస్థ కావాలని, ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ధనవంతులైనప్పటికీ సమాజంలో పేద ప్రజల కోసం ఉన్న సంపదను ఖర్చు చేశారన్నారు. నిరంతరం సమస్యల పరిష్కారం కోసం అంకితభవంతో పోరాటాలు చేశారన్నారు. కూలీల రాజ్యం, సోషలిజం రావాలని చేసే పోరాటాల్లో ముందు ఉండి నడిచారన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాటాల్లో నిలవాలన్నారు. వారి ఆశయాలు సాధించినప్పుడే వారికి ఘన నివాళులు అన్నారు. ప్రస్తుతం సమాజంలో ఎర్రజెండా పట్ల చిన్నచూపులు చూస్తున్నారని అది వారి అమాయకత్వం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా పాలన నడుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన సాగిస్తుందన్నారు. దేశంలో సామాన్యుడు జీవనం సాగించే పరిస్థితి లేదన్నారు. దేశ సంపదను దోచి కార్పొరేటు శక్తుల చేతుల్లో పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో పాలకుల విధానాల వల్ల పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రస్తుతం రాజకీయాల్లో అన్యాయం, అక్రమాలు, దోపిడీలు, చేసేవారు, అబద్దాలు చెప్పి మోసపూరిత వాగ్దానాలు చేసేవారు గెలుస్తున్నారన్నారు. అబద్ధాలు చెప్పే, మోసం చెప్పేవారిని ప్రజలు నమ్ముతున్నారు. వాస్తవాలను అర్థం చేసుకోవడానికి ప్రజలకు కొంత సమయం పడుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వాస్తవాలు చెపుతుండటం వల్ల ప్రజలు అర్థం చేసుకోవడం లేదన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ఓట్లు సీట్లు రాకపోయినా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. సంతలో సరుకుల ఓట్లు కొనుక్కుని అన్యాయంగా రాజ్యం ఏలితే ఎంతో కాలం ఉండదని చివరికి న్యాయమే గెలుస్తుంది అన్నారు. అందుకే కమ్యూనిస్టు న్యాయమైన పోరాటాలు చేస్తుందన్నారు.రాష్ట్రం దేశం సుఖ సంతోషాలతో ఉండాలంటే కమ్యూనిస్టు పార్టీ తో సాధ్యమవుతుంది అన్నారు. జనార్దన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి జానయ్య లాంటి నాయకుల త్యాగాలు వృధా కావన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పాదురు శశిధర్ రెడ్డి ,రవి నాయక్, ,రేమిడాల పరశురాములు, చోగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, పాల్వాయి రామ్ రెడ్డి,మాలి రమేష్ రెడ్డి, రెండు శ్రీనివాస్ , పాదూరి గోవర్ధన, రెమిడాల బిక్షం, క్రాంతి, శీలం సైదులు ,శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి ,బొమ్మగాని వెంకటయ్య, మద్దిరాల సత్తిరెడ్డి, ఎల్లయ్య ,లింగయ్య, పిఎన్ఎం నాయకులు పుట్టల సైదులు, మండల నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరి వ్యక్తి గత కక్షలతో ఊరిని బజారుకు ఈడుస్తున్నరు...

**గ్రామా డ్రైనేజీపై గోడ నిర్మిస్తున్నరాంటూ అధికారులకు ఫిర్యాదు**

**అక్కడ అసలు డ్రైనేజీ లేదు గ్రామస్తుల ఆవేదన**

**ఈ వివాదం పై ఇద్దరికీ గ్రామా కార్యదర్శి నోటీసులు జారీ**

**అందులో ఒకరు తీసుకోకుంటే గోడకు అంటించిన వైనం**





**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మే 04)ప్రతినిధి :** లిమడుగులపల్లి పాములపడ్ గ్రామం లో ఇద్దరి వ్యక్తి గత కక్షలతో మధ్య గ్రామానికి ఎలాంటి ఉపయోగం లేకున్నా ప్రతి సారి గ్రామాన్ని రచ్చకెక్కిస్తు గ్రామం పరువు తీస్తున్నారంటూ గ్రామస్థులు ఆవేదన చెందుతున్న సంఘటన నల్గొండ జిల్లా, మాడ్గుపల్లి మండలము, పాములపహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇదే విషయమై అసలు ఏమి జరుగుతుంది అని గ్రామస్థులను అడిగి తెలుసుకోగా, గ్రామంలో నిరుపేదలైన తీగల ప్రభాకర్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా దానిని నిర్మించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇంటి గోడను గ్రామం డ్రైనేజీపైనా నిర్మిస్తున్నారని అంబేద్కర్ అనే వ్యక్తి ఈ వివాదానికి తెరలేపాడని పలువురు తెలిపారు. గతంలో ఇక్కడ డ్రైనేజీ కాల్వ ఉండేదని దాని పైనే ఇల్లు నిర్మించుకుంటున్నారని, ప్రభాకర్ ఇందిరమ్మ బిల్లు నిలిపివేయాలని కోరుతూ ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరికి రాతపూర్వకంగా అంబేద్కర్ పిర్యాదు చేయడం జరిగింది అన్నారు. ఇట్టి విషయమై అధికారులు విచారణ చేయమని గ్రామా కార్యదర్శికి నోటీసులు జారీ చేశారు అని తెలిపారు.

**అక్కడ అసలు గ్రామం డ్రైనేజీనే లేదు - గ్రామస్థుల ఆవేదన:**

వాళ్ళ బజారు అవతల బజారులో 40 ఏళ్ల క్రితం మంచి నీళ్లబావి ఉండేదని ఈ వాడకట్టువాళ్లంత ఆ బావి నుంచి నీళ్లు బొక్కెన తో చేదుకొని నీళ్లు తీసుకెళ్లే వారని, ఆ సమయంలో వృధాగా క్రింద పొయ్యిన నీరు పై బజారు నుండి వాళ్ళ సొంత ఇంటి స్థలం లోంచి క్రిందికి వెళ్ళేవి అన్నారు. కాని ఇప్పుడు ఆ బావి పూడిపోయి ఎవరికి ఉపయోగంలేకుండా పోయిందని తెలిపారు. అక్కడ డ్రైనేజీ సైతం లేదని తెలిపారు. ఆ కాలు వల్ల ఊరిలో ఎవరికి ఎలాంటి ఉపయోగం లేదని పేర్కొన్నారు. కాని ఇద్దరి వ్యక్తిగత కక్షలతో ఊరిని ప్రతి రోజు ఏదో విధంగా పత్రికల్లో, సోషల్ మీడియాలో వేయిస్తూ పరువు తీస్తున్నారని పేర్కొంటున్నారు. ఎక్కడ చూసిన, నలుగురు గుమిగూడిన పాములపహాడ్ చర్చే వినిపిస్తుందని తెలిపారు. ఏదేమైన ఊరి విషయం బయటకు వెళ్లకుండా సమస్యను పరిష్కరించుకోవాలని గ్రామస్థులు పలువురు పేర్కొంటున్నారు.

**కార్యదర్శి ఇరువురికి నోటీసులు జారీ..ఒకరు నిరాకరణ**

ఇల్లు బిల్లును ఆపుదల చేయాలని పిర్యాదు చేసిన అంబేద్కర్‌కు, ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడు ప్రభాకర్ కు పంచాయతీ కార్యదర్శి మీ భూమికి సంబంధించి ధ్రువపత్రాలు అందజేయాలని ఇద్దరికీ నోటీసులు జారీ చేశారు. కాగా ప్రభాకర్ నోటిసులను తీసుకోగా, అంబేద్కర్ నోటీసులు తీసుకోవడానికి నిరాకరించాడు. ఈక్రమంలో చేసేదేమి లేక అంబేద్కర్ ఇంటి గోడకు నోటీసులు అంటించినట్లు తెలిపారు.





# రైతులు రుణాలను సద్వినియోగ పరుచుకోవాలి

**వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి**

**ప్రభాత సూర్య నర్సాపూర్ మే 06:** రైతులు బ్యాంకుల, సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను సద్వినియోగ పరుచుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి అన్నారు. బుధవారం నర్సాపూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలో మూడవరోజు బ్యాంక్ ల దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలు సహకార సంఘాల ఎఫ్ పి ఓ ల ద్వారా రైతులకు సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి, అదనపు కలెక్టర్ మెంచు నాగేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి మాట్లాడుతూ గత దశాబ్ద కాలం తో పోల్చుకుంటే ప్రస్తుతం తెలంగాణలో వరి సాగు పెరిగిందని, యూరియా వాడకం రెట్టింపు అయిందని అన్నారు. రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకొని దాని ద్వారా వచ్చే పరీక్షలను బట్టి ఎరువులను మోతాదులో వాడాలని కోరారు. రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి వచ్చే పంటలను సాగు చేయాలని అన్నారు .అనంతరం అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి దేవ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, వ్యవసాయ శాఖ ఏడిఏ సంధ్యారాణి, ఏవో దీపిక ,ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ సహకార సంఘాలు చిన్న కారు రైతులకు రుణాలు అందజేయాలి



**మిర్యాలగూడ మే 6:- (ప్రభాత సూర్య) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రానున్న ఖరీఫ్ సీజన్లో దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలు అందజేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -99లో రైతు వారోత్సవాలలో భాగంగా స్థానిక మండల పరిషత్ ఆవరణలోని రైతు వేదికలో సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార రుణాల ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అర్హులైన సన్న, చిన్న కారు రైతులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్పీఓల ద్వారా సేవలందించాలని కోరారు. ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సజావుగా జరిగేలా మార్కెటింగ్ శాఖ పర్యవేక్షించాలని ఆయన కోరారు. ప్రస్తుత రబీ సీజన్లో రానున్న ఖరీఫ్ సీజన్లో దాన్యానికి మద్దతు ధర వచ్చేలా మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణ ఉండాలన్నారు. అతి తక్కువ వడ్డీపై 9లక్షల నుండి 30లక్షల రూపాయలవరకు వివిధ రకాల రుణాలు సహకార బ్యాంకులు ఇస్తున్నాయని డివిజన్ సహాయ సహకార అధికారి కృష్ణనాయక్ తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ గ్రేడ్ ఒన్ కార్యదర్శి వెంకన్న, కేంద్ర సహకార బ్యాంకు మేనేజర్లు కె. అలివేలు, సుగుణకుమార్, సంఘాల సిఇఓల సంఘం జిల్లా అధ్యక్షుడు పడిగపాటి వెంకట్ రెడ్డి, సిఇఓలు వెంకట్ రెడ్డి, సతీష్, సైదులు, రోహిత్, ఎఇఓలు ఎండి.షఫీ, ఎ.సైదులునాయక్, రమేష్ నాయక్ లు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ అధ్యక్షతన జోనల్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ పరిధిలోని అన్ని విభాగాల హెడ్స్ (ఎచ్ ఓ డిస్ )పాల్గొన్నారు. వివిధ విభాగాల మధ్య అంతర్గత సమన్వయం లోపించకుండా చూడాలని, తద్వారా పనుల్లో జాప్యాన్ని నివారించాలని కమిషనర్ ఆదేశించారు.ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం: పౌర సేవల డెలివరీ మరింత సమర్థవంతంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.లక్ష్యాల సాధన: వార్షిక లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి విభాగం ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.వర్షాకాల సన్నద్ధత: రానున్న రోజులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ, రోడ్ల మరమ్మతులు మరియు ఇతర అత్యవసర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని చర్చించారు.ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ తో పాటు వివిధ విభాగాల అధికారులు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ మరియు ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో పి.రాజ్యలక్ష్మి దేవికి పీహెచ్.డీ.

**పటాన్చెరు, మే 6,ప్రభాత సూర్య :** పటాన్చెరు మండలం లోని జీవక్రియ రుగ్మతల నిర్వహణలో గట్ మైక్రోబయోటా యొక్క చికిత్సా సామర్థ్యంపై పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని పి.రాజ్యలక్ష్మీ దేవిని డాక్టరేట్ వరించింది. 'ఎలుకలలో స్థూలకాయం, మధుమేహ చికిత్స కోసం ప్రోబయోటిక్స్ తో కలిపి స్వల్ప-శృంఖల కొవ్వు ఆమ్లాలు (షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ లేదా ఎస్సీఎఫ్ఏలు) పోషించే పాత్ర' అనే శీర్షికతో ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ ఎం.విన్యాస్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఊబకాయం, టైప్ II మధుమేహాన్ని పరిష్కరించడంలో ఎస్సీఎఫ్ఏలు, ప్రోబయోటిక్స్ యొక్క ఆశాజనకమైన పాత్రను ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. స్థిరపడిన ప్రయోగాత్మక నమూనాలను ఉపయోగించి, ఈ పరిశోధన శరీర బరువు, లిపిడ్ ప్రొఫైల్, ఇన్సులిన్ సెన్సిటివిటీ, గ్లైసెమిక్ నియంత్రణతో సహా కీలక జీవక్రియ పారామితులను మిశ్రమ చికిత్స గణనీయంగా మెరుగుపరిచిందని



నిరూపించిందన్నారు. హిస్టోలాజికల్ పరిశోధనలు కాలేయం, ప్యాంక్రియాటిక్ కణజాలాలలో మెరుగుదలలను మరింతగా నిర్ధారించాయని తెలిపారు. ముఖ్యంగా, అధ్యయనం చేసిన ఎస్సీఎఫ్ఏలో ఒకటైన బ్యూటిరేట్, అత్యుత్తమ యాంటీడయాబెటిక్ కార్యాచరణను ప్రదర్శించిందన్నారు. మాలిక్యులర్ డాకింగ్ విశ్లేషణలో, ఇది లెప్టిన్, ఇన్సులిన్ రిసెప్టర్లు, న్యూరోపెప్టైడ్ వై రిసెప్టర్ల వంటి కీలక జీవక్రియ నియంత్రకాలతో బలంగా సంకర్షణ చెందుతుందని వెల్లడైనట్టు తెలియజేశారు. ఇది జీవక్రియ సంకేత మార్గాలలో దీని పాత్రను ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. ఈ పరిశోధనల ప్రకారం, ఎస్సీఎఫ్ఏలు, ముఖ్యంగా ప్రోబయోటిక్స్ తో కలిపి వాడినప్పుడు, ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, సంబంధిత జీవక్రియ రుగ్మతలను నివారించడానికి, నిర్వహించడానికి చికిత్సా ఏజెంట్లుగా గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని సూచిస్తున్నట్టు వెల్లడించారు. డాక్టర్ రాజ్యలక్ష్మీ దేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ కలసి శుభాకాంక్షలు తెలిపిన పీ ఏ సీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి...

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన శుభసందర్భంగా నారాయణ్ అమిత్ మాలెంపాటి ఐఏఎస్ ని కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు శ్రీ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ల తో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.



## ఈదులకుంట చెరువు కబ్జాపై సీపీఐ ఆందోళన....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి మండలం కానామెట్టు గ్రామ పరిధిలోని ఈదులకుంట చెరువుపై జరుగుతున్న అక్రమ కబ్జాలు, నిర్మాణాలపై సీపీఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువును ఆక్రమించి సెల్లార్ తవ్వకాలు చేపడుతున్న ఎస్వీఎన్ కన్స్ట్రక్షన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఆరు ఎకరాలు ఐదు కుంటల విస్తీర్ణంలో ఉన్న చెరువును రక్షించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి పర్వతాలు హెచ్చరించారు. చెరువుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈ.రామకృష్ణ, కే.చందు యాదవ్, తుప్పాకుల రాములు, జెట్టి శ్రీనివాస్‌తో పాటు సీపీఐ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బారులో ప్రజా సమస్యలపై మంత్రి కి వినతిపత్రం ఇచ్చిన పసుమర్తి

### నేలకొండపల్లిలో బస్టాండ్ నిర్మాణం గ్రంధాలయం పూర్తి చేయాలని వినతి



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాసరావు పలు సమస్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ లేక మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రంథాలయం నిర్మాణ దశలో ఆగిపోయిందని నేలకొండపల్లిలో అక్రమ వెంచర్లు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లిలో అసంపూర్తిగా ఉన్న సెంటర్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని పలు సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

## ఘనంగా మందుల శివకుమార్ జన్మదిన వేడుకలు





**కూకట్ పల్లి, మే 06 (ప్రభాత సూర్య):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల శివకుమార్ జన్మదిన వేడుకలు ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జన్మదిన సందర్భంగా శివకుమార్ ను కలసి కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాచర్ల విష్ణు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్ రావు, ఎస్ పరశురామ్, పోసాల రాజు, సోహన్ రావు, పంతం వెంకటేశ్వర్లు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పెన్షన్ల కోసం ప్రవేశపెట్టిన ముఖ ఆధారిత గుర్తింపును వెంటనే రద్దు చేయాలి

### కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

**భువనగిరి, మే 06(ప్రభాత సూర్య):** వృద్ధాప్య పెన్షన్ల కోసం ప్రవేశపెట్టిన ముఖ ఆధారిత గుర్తింపు ప్రక్రియ వల్ల లబ్ధిదారులు, ముఖ్యంగా వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పెన్షన్ల దారుల ముఖ ఆధారిత గుర్తింపు రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు. బుధవారం భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, బస్వాపురం గ్రామాలలో పెన్షన్ల దారుల సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేలిముద్రలు సరిపోలని వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేపంతో ముఖ ఆధారిత గుర్తింపు పెట్టడం వల్ల ఫేస్ రికగ్నిషన్ సరిగ్గా పనిచేయక పోవడం వల్ల వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏక్కడో పెన్షన్ల పంపిణీలో జరిగిన అవినీతి సాకుగా చూపించి మొత్తం పెన్షన్ దారులను ఇబ్బందులు పెట్టడం కరక్టు కాదని, పెన్షన్ల కోసం ఎర్రటి ఎండలో వృద్ధులు అవస్థలు



పడుతున్నారని, ఫోన్లో ముఖం ఆధారితం రాకపోవడం వల్ల పలుమార్లు ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి అలసిపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ముఖ ఆధారిత గుర్తింపు తీసివేసి పెన్షన్ల దారులకు పాత పద్ధతిలో పెన్షన్లు ఇవ్వాలని నర్సింహ కోరారు.

## మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం



**తుర్కపల్లి ,మే 6 ప్రభాత సూర్య :** మంత్రి కొండా సురేఖ ఇటీవల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు అన్నారు .బుధవారం తురకపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మంత్రి మాటలు కోట్లాదిమంది హిందువుల విశ్వాసాలను కించపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. దేవాలయ శాఖకు బాధ్యత వయస్సు భక్తిని దైవ నామాన్ని ధనంతో పోల్చడం ఆమె అహంకారానికి నిదర్శనం అని అన్నారు దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి హిందూ ధర్మాన్ని భక్తుల విశ్వాసాలను అవహేళన చేయడం దారుణమని రాష్ట్రంలో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఎన్నో దేవాలయాలు ఉన్నాయని ,వాటికి చిల్లిగవ్వ కేటాయించలేని మీరు దేవుడు నామాన్ని అవమానిస్తారా అని అగ్రహాన్ని వ్యక్తం చేశారు. పవిత్రమైన రామ నామాన్ని వెక్కిరించడం క్షమించరాని నేరమని అధికార గర్వంతోటే ఇటువంటి మాటలు వస్తున్నాయని ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షుడు ఆకుల భాస్కర్ ,తరుణ్ శ్రీహరి ,గోగీకర్ శ్రీను వంశీ పాల్గొన్నారు



## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి..

**ఆలేరు మే 6 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణ కేంద్రంలో బుధవారం టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి ప్రభుత్వము కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తున్న విధానం పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకలు చోటు లేకుండా చేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతిపక్షాల నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రైతులకు ఏ కాలంలో 2 లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ధాన్యం కు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కడిగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, కో ఆప్షన్ మెంబర్ ఎమ్మెస్ విజయకుమార్, చింతకింది మురళి, కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్,నాయకులు మల్లెల శ్రీకాంత్, కలకుంట్ల లోకేష్, పాము శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేయటం సిగ్గుచేటు..

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్

**ఆలేరు మే 6 ప్రభాత సూర్య.. :** ఆలేరు మున్సిపాలిటీలో బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఫ్లెక్సీ బొమ్మను దహనం చేయటం సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కుతుందనే ఉద్దేశంతో ఏదో ఒక విమర్శన చేసి బురద చల్లే ప్రయత్నం చూస్తున్నారని తెలిపారు. ఏది ఏమైనా వచ్చే ఎలక్షన్లలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేస్తారు. మరొసారి ఎమ్మెల్యే పై బురద చల్లాలని చూస్తే బిఆర్ఎస్ నాయకులను రోడ్లమీద తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు జూకంటి సంపత్, పస్తం ఆంజనేయులు, కో ఆప్షన్ మెంబర్లు ఎమ్మెస్ విజయ్ కుమార్, చింతకింది మురళి, నాయకులు బీజన భాస్కర్, మల్లెల శ్రీకాంత్, జెట్టాసిద్దులు, పిక్క శ్రీనివాస్, ఎండి గౌస్, కలకుంట్ల లోకేష్, పాము శివ, సుక్క రామస్వామి తదితరులు పాల్గొన్నారు.





# ఈకేవైసీని వెంటనే రద్దు చేయాలి

**తుర్కపల్లి ,మే 6 ప్రభాతసూర్య :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కష్టాలు పెడుతూ పనికి దూరం చేస్తున్న ఈ కేవైసీ ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు రెండు పూటలా అన్నం పెడుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జిరాంజీ చట్టాన్ని తేవడం చాలా దారుణమని వెంటనే ,ఇట్టి నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 200 నుండి 250 రూపాయలు రావడం లేదని అన్నారు. అనంతరం నూతన మండల కమిటీని 11 మందితో ఎన్నుకున్నారు మండల అధ్యక్షునిగా కొక్కొండ లింగయ్య, కార్యదర్శిగా కోట నాగరాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ , వెంకటేశం, సిలువేరు పెంటయ్య, గుండెబోయిన వెంకటేశం, కోట వినోద, కోట అలివేలు లక్ష్మీ, మిర్యాల రామచంద్రయ్య, పోచయ్య ,పుష్ప, మల్లమ్మ, చింటూ, పవన్ పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ లో నేలకొండపల్లిలో పలు సమస్యలపై మంత్రి కి వినతి పత్రం అందించిన మారిశెట్టి



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** నేలకొండపల్లి మండలం గువ్వల గూడెంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నేలకొండపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు నేలకొండపల్లిలో పలు సమస్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. నేలకొండపల్లిలో బస్టాండ్ నిర్మాణం ఖమ్మం - కోదాడ నేషనల్ హైవే ఎగ్జిట్ తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం వంటి వివిధ సమస్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు మూడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఏస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం




**ఆలేరు, ఏప్రిల్ 6 (ప్రభాత సూర్య):** ఆలేరు పిఏసిఏస్ నూతన పాలకవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా చైర్మన్‌గా మొగులగాని మల్లేష్‌కు సొసైటీ కార్యదర్శి వెంకట్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.

అనంతరం చైర్మన్ మొగులగాని మల్లేష్ మాట్లాడుతూ. సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం పాత పాలకవర్గానికే తిరిగి బాధ్యతలు అప్పగించడం హర్షణీయమని పేర్కొన్నారు. రైతులకు సొసైటీ సేవలు సమర్థవంతంగా అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. పాలకవర్గం సమిష్టి నిర్ణయాల మేరకు సొసైటీ అభివృద్ధి కోసం చర్యలు చేపడతామని తెలిపారు.అనంతరం పాలకవర్గంతో ఉన్న చిత్రపటాలను సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్లు కుళ్ళ సిద్దులు, గవ్వల నర్సింహులు, బిసా కృష్ణం రాజు, అరె మల్లేశం, దరెడ్డి శేఖర్ రెడ్డి, సుందర్ నాయక్, కో-ఆప్షన్ సభ్యుడు బండి ఉపేష్, సిబ్బంది ప్రభాకర్, సంజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కార్పొరేషన్ పాలక మండలలో దూదేకుల కులం కార్పొరేషన్ లేకపోవడం చాలా బాధాకరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 125 జిఓ తో ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఎటువంటి కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదు అత్యంత శోచనీయం దూదేకుల కులస్తులు విద్యాపరంగా ఉద్యోగపరంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో అత్యంత వేరుపబడి ఉన్న కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయలేకపోవడం చాలా దారుణమని వెంటనే దూదేకుల కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియమించాలని 100 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి....







**ఆలేరు మే 6 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలో కొలనుపాక గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బిఆర్ఎస్ ఆలేరు మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఆయన తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ ఆరె మల్లేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, మందనపల్లి మాజీ సర్పంచ్ కోటగిరి పాండరీ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్ రెడ్డి రఘుపతి రెడ్డి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్ వార్డు సభ్యులు బొంకూరు మల్లేష్, బల్లెపు సంపత్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులున్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్





**ఆలేరు, మే 6 (ప్రభాత సూర్య):** రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమని భాస్కర్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అర్హులైన లబ్ధిదారులకు వివరించి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఒకే దఫాలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేపట్టిన రేవంత్ సర్కార్ రైతు పక్షపాతి ప్రభుత్వమని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ హాల్‌లో హమాలీలు, రైతులకు తాగునీటి సౌకర్యం లేకపోవడం తమ దృష్టికి వచ్చిందని, త్వరలో ఎమ్మెల్యే సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో మార్కెట్ కమిటీ సెక్రటరీ పద్మజ, డి ఎం ఓ సారంగపాణి, ఎఫ్ పి ఓ జిల్లా అధికారి పాండరి, డిసిసి బ్యాంక్ మేనేజర్ కావ్య, పిఏసిఎస్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిలుకు కిష్టయ్య, ఎగ్గిడి యాదగిరి,ఎఫ్ పి ఓ డైరెక్టర్ వస్పరి స్వామి, గుండ్ల గూడెం సర్పంచ్ ఏసీ రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి, దూసరి ఆంజనేయులు, మురళి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 12 న టీజేఎస్ పార్టీ ప్లీనరీని

# విజయవంతం చేయండి




**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఈనెల 12 న జరగనున్న తెలంగాణ జన సమితి పార్టీ 4వ ప్లీనరీని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ బోనకల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సర్దార్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి జింగిపల్లి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నాటి కెసిఆర్ నాయకత్వం కొత్త రాష్ట్రానికి ఉద్యమ ఆకాంక్షల వెలుగులో కొత్త అభివృద్ధి నమూనాను రూపొందించి ఆర్థిక రాజకీయ సామాజిక సమన్వయం దిశగా ముందుకు సాగకపోగా సీమాంధ్ర పాలన విధానాన్ని కొనసాగిస్తూ కాంట్రాక్టులు కమిషన్లు నోట్లు ఓట్లు సీట్లు, కేంద్రంగా పాల సాగింది. రాష్ట్ర రాజకీయాలను డబ్బు అధికారం చుట్టూ తిరిగేలా మార్చారు. ఈ పరిస్థితుల్లో మారాల్సింది కేవలం పాలకులు మాత్రమే కాదు రాజకీయ విధానాలు మరియు పాలన పద్ధతులేని గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకత్వం ప్రజాస్వామ్య రాజకీయాల అవసరాన్ని భావిస్తూ ఎన్నికలను ఆర్థిక బల ప్రదర్శనగా కాకుండా రాజ్యాంగ విలువలను నిలబెట్టే ప్రక్రియ గా మార్చాలనే లక్ష్యంతో తెలంగాణ ఉద్యమ రథసారథి ఆశ్చర్య కోదండరాం నాయకత్వంలో 29 ఏప్రిల్ 2018 న తెలంగాణ జన సమితి ఆవిర్భవించింది పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజల పక్షాన నిలబడుతూ ఆదివాసులకు ఉద్యమకారులకు నిరాశ్రయులైన పేదల పక్షాల జన సమితి పోరాటం చేసింది. అందులో భాగంగా ఈ ప్రయాణం ముందుకు సాగే విధంగా తెలంగాణ జన సమితి పార్టీ భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు మే 12 న హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు లోని జలవిహార్ లో నాలుగో రాష్ట్ర ప్లీనరీ జరగనుంది ఈ ప్లీనరీని విజయవంతం చేయాల్సిందిగా సంఘాలను ఉద్యమకారులను మేధావులను కోరారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం నగర నాయకులు దేవేళ్ళ నాగేశ్వరరావు వికలాంగుల సంఘం మండల నాయకులు మరియు కార్మిక నాయకులు ప్రైవేట్ లెక్చరర్స్ యూనియన్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు మేధావులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# యూపిలో దారుణ ఘటన

### బాడిపై అత్యాచారం హత్య

### దుండగుడిని కాల్చి చంపిన పోలీసులు

లక్నో: ఓ కామాంధుడిని ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు కాల్చి చంపేశారు. ఏడేళ్ల బాలుడిపై హత్యాచారం కేసులో ఎన్‌కౌంటర్ చేశారు. పక్కా సమాచారంతో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లగా పోలీసులపై దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా కామాంధుడు హతమయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. మంగళవారం నాడు హర్దోయ్ జిల్లా మతియమౌలోని మొక్కజొన్న పొలంలో ఏడేళ్ల బాలుడి మృతదేహం లభ్యమైంది. చిన్నారిని అపహరించిన మెహనూర్ (32) అత్యాచారం చేశాడు. అనంతరం హత్య చేసి మృతదేహాన్ని అక్కడే పడేశాడు. ఈ నేరాన్ని లైంగిక దాడిగా కాకుండా డబ్బుల కోసం చేసిన కిడ్నాప్‌గా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడు. ఈ మేరకు దొంగిలించిన సిమ్ కార్డు సహాయంతో బాధిత కుటుంబానికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. అయితే, వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మేరకు మెహనూర్‌పై రూ.50 వేల రివార్డును పోలీసులు ప్రకటించారు.

# రైతులను ముంచి.. ఇప్పుడు మొసలి కన్నీరు

### కెసిఆర్ హయాంలో 7వేలమంది రైతుల మరణం

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ: కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలు 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని ఎద్దేవా చేశారు. బుధవారం జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుపై నాయిని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక నకిలీ విత్తనాలు అమ్మే ముఠా అని, వారి హయాంలో 7 వేల మంది రైతులు మరణించారని ఆయన గుర్తుచేశారు. రైతులపై ఎఫ్ఐఆర్ చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, రైతులను నట్టేట ముంచిన చరిత్ర వారిదని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్‌ను అడ్డంపెట్టుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ' స్క్రిప్ట్ రాసిస్తే చదవడం కాదు, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయా నీది?. ఒకప్పుడు మీ కుటుంబం సోనియా గాంధీ చుట్టూ తిరిగారు. కేటీఆర్ వెంట ఉన్న వాళ్లంతా దోపిడీదారులే.. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హనుమకొండ చౌరస్తాకు వస్తావా? రైతులను నట్టేట ముంచింది బీఆర్ఎస్. నా ప్రశ్నలకు కాదు, ముందు నీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వు' అని అన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున చర్యలు

### మైనారిటీల అభివృద్ధికి రూ.1000 కోట్లు

### మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్

అమరావతి, మే6: రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ స్పష్టం చేశారు. బుధవారం రాజధాని అమరావతిలోని ఏపీ అసెంబ్లీలో మైనార్టీస్ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహ్మద్ నసీర్ మాట్లాడుతూ.. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో మైనారిటీలకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. పీఎంజేవీవై కింద రూ.275 కోట్ల నిధుల విడుదల చేసినట్లు చెప్పారు. మైనారిటీల అభివృద్ధికి రూ.1000 కోట్ల డీపీఆర్‌లు సిద్ధం చేశామని పేర్కొన్నారు. గుంటూరు, నంద్యాలలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

# కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఫైర్

**బీఆర్ఎస్ హయాంలో రైతు రుణమాఫీని నాలుగు విభాగాలుగా విభజించారన్న సీతక్క**

**రైతు కుటుంబాలను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శ**

**బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా ఇచ్చిందని వ్యాఖ్య**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. రైతుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని ఆమె అన్నారు. కేటీఆర్ తన అహంకారపూరిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రుణమాఫీని నాలుగు విడతలుగా విభజించి రైతులను ఇబ్బంది పెట్టారని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చిందని తెలిపారు.గత ప్రభుత్వం పంట బోనస్ హామీని తుంగలో తొక్కితే, తమ ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోందని పేర్కొన్నారు. రైతు బంధు నిధుల విడుదల విషయంలో గతంలో తీవ్ర జాప్యం జరిగేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు విడుదల చేసిందని గుర్తు చేశారు.తాము ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నామని, ఫామ్ హౌస్‌లకో లేక ఫారిన్ టూర్లకో పరిమితం కాలేదని కేటీఆర్‌కు చురకలంటించారు. గత ప్రభుత్వంలో జరిగిన కమీషన్ల దందాల గురించి అందరికీ తెలుసని, అటువంటి వారు ఇప్పుడు కమీషన్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోకపోతే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్‌ను సీతక్క హెచ్చరించారు.

# విమర్శించడం తప్ప పేర్ని నానికి బందరు ప్రయోజనాలు పట్టవు: కొల్లు రవీంద్ర

**బందరు చరిత్ర తిరగరాసేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్న కొల్లు రవీంద్ర**

**రోడ్లు, తాగునాటి సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి**

**గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందకుండా చేసిందని విమర్శ**

బందరు (మచిలీపట్నం) చరిత్ర తిరగరాసేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆయన... ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కేవలం విమర్శలకే పరిమితమైన మాజీ మంత్రి పేర్ని నానికి బందరు ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు. అభివృద్ధి పనులను ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 28 లక్షలతో పనులు చేపడుతున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో బందరు రూపురేఖలు మారుస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందకుండా చేసిందని, కరగ్రహారం లేఅవుట్ పేరుతో భూములను తక్కువకు కొని ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మి దోచుకున్నారని ఆరోపించారు. ఇనుము దొంగతనంపై పేర్ని నాని చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేస్తూ, నిరుపయోగంగా ఉన్న ఇనుమును ప్రజల అవసరాల కోసం వినియోగించడంలో తప్పులేదని మంత్రి స్పష్టం చేశారు.

# వైసీపీ నాయకుల నేరచరిత్రను ప్రపంచస్థాయి ఇన్వెస్టిగేషన్ ఛానల్ బయటపెట్టింది: పంచుమర్తి అనురాధ

**వైసీపీ గొడ్డలి పార్టీ, నేరస్థుల పార్టీ అన్న అనురాధ**

**ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి జగన్ రాజకీయ అనుచరుడని వెల్లడి**

**ప్లానెట్ కిల్లర్స్ డాక్యుమెంటరీతో ప్రపంచవ్యాప్తంగా వైసీపీ నేర చరిత్ర బయటపడిందన్న అనురాధ**

ప్రపంచస్థాయి ఇన్వెస్టిగేటివ్ ఛానల్ జావా డిస్కవర్ విడుదల చేసిన డాక్యుమెంటరీ వైసీపీ నాయకుల నేరచరిత్రను బయటపెట్టిందని, జగన్ రెడ్డి కిల్లర్ పార్టీ, క్రిమినల్ పార్టీ, గొడ్డలి పార్టీ, మాఫియా పార్టీకి అధ్యక్షుడని ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, నేర చరిత్ర ఉన్న పొలిటీషియన్ జగన్ రెడ్డి గురించి ప్రపంచవ్యాప్తంగా కొన్ని యూనివర్సిటీలలో రీసెర్చ్ కేస్ స్టడీగా ఉందని అన్నారు.ఇప్పుడు కొత్తగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన జావా డిస్కవర్ అనే ఇన్వెస్టిగేషన్ ఛానల్ 'ప్లానెట్ కిల్లర్స్ ది ఫారెస్ట్ డిస్ట్రాయర్' అనే పేరుతో ఒక కథనాన్ని ప్రచురించిందని తెలిపారు. ఆ డాక్యుమెంటరీలోని నేరచరిత్రలో కొల్లం గంగిరెడ్డి ఉన్నాడని, ఇతను ఒక ఎర్రచందనం స్మగ్లర్ అని ఆరోపించారు. అతను వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి నమ్మకమైన అనుచరుడని తెలిపారు.కడప జిల్లా రాజకీయాలను ప్రభావితం చేయగలిగే సమర్థుడు కొల్లం గంగిరెడ్డి అని ఆమె పేర్కొన్నారు. 2003లో తిరుపతిలో అలిపిరి వద్ద నారా చంద్రబాబునాయుడుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ఇతను ఒక నిందితుడుగా ఉన్నాడని విమర్శించారు. వై.ఎస్. వివేకానందరెడ్డి హత్య కేసులోనూ ప్రధాన నిందితుడు కొల్లం గంగిరెడ్డి అని తెలిపారు. ఇతని సోదరుడు జగన్ మోహన్ రెడ్డి హయాంలో డీసీసీ చైర్మన్‌గా వ్యవహరించారని గుర్తు చేశారు.ఇలాంటి జగన్ నేర చరిత్ర గురించి ప్రపంచం మొత్తం బట్టబయలు చేసిన ఈ పరిస్థితి గురించి వైసీపీ నేతలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. "జగన్ ఎలాంటి వాళ్ళని ప్రోత్సహించారు? ఎలాంటి వాళ్ళని బెయిల్ నుంచి తప్పించారు? మొత్తం తేటతెల్లమైంది" అన్నారు. ప్రపంచస్థాయిలో ఉన్న కంపెనీలతో పరిచయాలు పెంచుకొని ఆ కంపెనీలన్నిటిని ఆంధ్రప్రదేశ్‌కి నారా చంద్రబాబునాయుడు ఏ రకంగా తీసుకువస్తున్నారో అందరూ చూస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి ప్రపంచస్థాయి స్మగ్లర్ తో, నేర చరిత్రలతో ఉన్న వ్యక్తులతో సహవాసం చేశారని ఆరోపించారు. వైసీపీ పార్టీని గొడ్డళ్ల పార్టీ అంటుంటే వైసీపీ నేతలు గింజుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్ లో ఉపయోగించే గొడ్డళ్ళన్నీ ఇడుపులపాయ నుంచి వెళ్లాయని వైసీపీ నాయకులు తెలుసుకోవాలని అన్నారు.

# మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన

**బాధితులకు డబ్బులు చెల్లిస్తే కేసులు వాపస్ తీసుకుంటామన్న న్యాయవాది**

**కానీ ఈ కేసులో ఆమె తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం**

**మంగ్లీ, ఆమె సోదరుడిపై వివిధ పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయని వెల్లడి**

**వీటికి వారు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న**



మైక్రోఫైనాన్స్ కేసులో గాయని మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన చేశారు. ఈ కేసులోని బాధితులకు మంగ్లీ, ఆమె సోదరుడు డబ్బులు చెల్లిస్తే కేసులు వాపస్ తీసుకోవడానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు. మైక్రోఫైనాన్స్ కేసులో మంగ్లీ ప్రతిసారి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగ్లీతో పాటు ఆమె సోదరుడు శివపై గద్వాల్, గచ్చిబౌలి, నల్గొండలలో కేసులు ఉన్నాయని తెలిపారు.ఈ కేసులకు సంబంధించి వారు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మైక్రోఫైనాన్స్ కేసులో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని తాము డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసినట్లు తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలుస్తామని అన్నారు. బాధితులకు న్యాయం జరగాలని ఆయన తెలిపారు. మైక్రోఫైనాన్స్ పేరిట అధిక లాభాలు వస్తాయని నమ్మించి మంగ్లీ, ఆమె సోదరుడు సహా మరికొంతమంది కోట్లాది రూపాయల మోసగించారని పలువురు బాధితులు సికింద్రాబాద్‌కు చెందిన న్యాయవాది సుబ్బారావును కలిశారు. ఈ విషయం తెలుసుకోవడానికి సుబ్బారావు సంప్రదించగా, మంగ్లీ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మరోవైపు, తనపై దుష్ప్రచారం చేయడం ద్వారా న్యాయవాది సుబ్బారావు ప్రాచుర్యం పొందాలనుకుంటున్నారని మంగ్లీ అదే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# భార్య వివాహేతర సంబంధం.. కిరాతకంగా హత్య చేసిన భర్త!

కృష్ణా జిల్లా: భార్య మరొకరితో సహజీవనం చేస్తోందని తెలుసుకుని ఆమెను అతి కిరాతకంగా ఇనుప రాడ్డుతో మోది హతమార్చిన ఘటనలో నిందితులను అదుపులోకి తీసుకున్నామని గుడివాడ డీఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం డీఎస్పీ నిందితుల వివరాలను వెల్లడించారు. దిమ్మిటి ప్రసన్నకుమారి(30) తన భర్త మురళీ కృష్ణతో వివాదాల కారణంగా భర్తను వదిలేసి మరో వ్యక్తితో పామర్రులో సహజీవనం చేస్తోంది. తనతో కాపురం చేయకుండా కుటుంబ పరువు తీస్తున్నట్లుగా భావించిన మురళీకృష్ణ తన అన్నదమ్ములను వెంట బెట్టుకుని ఈనెల 4వ తేదీ ఉదయం రెండు బైక్‌లపై పామర్రు వచ్చాడు. ప్రసన్నకుమారి ఉంటున్న ఇంటికి వెళ్లి తలుపులు బద్దలు కొట్టి ఆమెను ఇనుప రాడ్డుతో మోది చంపాడు. అనంతరం నిందితులు అక్కడ నుంచి పారిపోతూ దుస్తులు, ఆమెను చంపడానికి ఉపయోగించిన ఇనుపరాడ్డును గుడివాడ వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన పొదలలో పడవేసి వెళ్లి పోయారు. ఈ ఘటనపై



మృతురాలి తండ్రి గోళ్ల రాజారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లక్ష్మీప్రసన్న కుమారిని తన అల్లుడు మురళీ కృష్ణ, అన్నయ్య రాంబాబు, మరో తమ్ముడు నాగేశ్వరరావు అలియాస్ చంటి తన అన్నయ్య రాంబాబు కుమారుడు మైనర్ అయిన మరో వ్యక్తితో కలిసి తన కుమార్తెను ఇనుప రాడ్డుతో కొట్టి చంపినట్లుగా ఆ రిపోర్టులో పేర్కొన్నారు. దీనిపై అప్పటి పామర్రు ఇన్‌ఛార్జి గుడివాడ టూ టౌన్ సీఐ హనీష్ కొంది మంది సాక్షులను విచారించగా తదుపరి పామర్రు సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ నాగ ప్రసాద్ విచారణను కొనసాగిస్తూ మరి కొందరు సాక్షులను విచారించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో పామర్రు నుంచి గుడివాడ వెళ్లే రోడ్డులో కొత్తూరు దాటిన తర్వాత కొడాలి రామేశ్వరరావు మునగతోట పక్కన నిందితులు వారు దాచిన ఇనుప రాడ్డు బట్టలు వెతుకుతుండగా, పామర్రు సీఐ సీహెచ్ నాగప్రసాద్, ఎస్ఐ కె.శ్రీనివాస్ సిబ్బందితో వెళ్లి నిందితులను పట్టుకున్నారు. ఇనుపరాడ్డు, దుస్తులు, వారు వాడిన ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. నిందితులను తదుపరి విచారణ కోసం కోర్టులో హాజరు పరుస్తామన్నారు. నిందితులపై రౌడీ షీట్ తెరుస్తామని డీఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పామర్రు సీఐ, ఎస్ఐలను ఆయన అభినందించారు.

# ఐపీఎస్ సుమతికి వేధింపులు..

## పోకిరీలకు దిమ్మతిరిగే షాక్

హైదరాబాద్: నగరంలో పోకిరీల ఆట కట్టించేందుకు మల్కాజ్‌గిరి సీపీ సుమతి సరికొత్త ప్రయోగం చేశారు. కామన్ లేడీలా అర్ధరాత్రి రోడ్డుపై నిల్చున్నారు. దీంతో, సుమతిని చుట్టుముట్టిన పోకిరీలు.. వేధింపులకు గురి చేశారు. వస్తావా? రేటెంత? అంటూ ఐపీఎస్‌నే వేధింపులకు గురిచేశారు. అనంతరం, దాదాపు 40 మంది పోకిరీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఐపీఎస్ అధికారిణినే ఇంత వేధించారు అంటే అత్యవసర పరిస్థితుల్లో అర్ధరాత్రి బయటకు వెళ్ళే సాధారణ మహిళల పరిస్థితి ఏంటి? అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మల్కాజ్‌గిరి సీపీ సుమతి తన మార్క్



చూపించారు. దిల్‌సుఖ్‌నగర్‌లో పోకిరీలకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. సీపీ సుమతి మంగళవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజాము 3.30 వరకు స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా కామన్ లేడీలా అర్ధరాత్రి రోడ్డుపై నిల్చున్నారు. ఈ సందర్భంగా అధికారి సుమతిని పోకిరీలు చుట్టుముట్టారు. 'వస్తావా? రేటెంత?' అంటూ అసభ్య పదజాలంతో వేధించారు. దీంతో, దాదాపు 40 మంది ఆకతాయిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, స్పెషల్ ఆపరేషన్‌లో పట్టుబడ్డ వారంతా విద్యార్థులు, ఉద్యోగార్థులు కావడం గమనార్హం. వీరిలో పలువురు గంజాయి మత్తులో ఉన్నట్లు సమాచారం. 40 మంది పోకిరీలకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.

- వస్తావా? రేటెంత? అంటూ ఐపీఎస్ అధికారిణి సుమతికి వేధింపులు
- దిల్‌సుఖ్‌నగర్‌లో మంగళవారం అర్ధరాత్రి మల్కాజ్‌గిరి సీపీ సుమతి స్పెషల్ ఆపరేషన్
- కామన్ లేడీలా అర్ధరాత్రి రోడ్డుపై నిల్చున్న ఐపీఎస్ అధికారి సుమతిని చుట్టుముట్టిన పోకిరీలు

# సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు: కవిత

**కార్పొరేట్ విద్యాసంస్థలు కోట్లు దండుకుంటున్నాయన్న కవిత**

**ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని డిమాండ్**

**హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ భూములు కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపణ**

విద్యా రంగంలో పెరుగుతున్న ఫీజుల దోపిడీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి కోట్లు దండుకుంటున్నాయని, వీటిని నియంత్రించకపోతే రాష్ట్రవ్యాప్త పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు. విద్యాశాఖ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రే చూస్తున్నప్పటికీ, స్కూల్ ఫీజులు 50 నుండి 120 శాతం పెరిగినా పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మే నెలలోనే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో ఉన్నట్లుగా శాశ్వత నియంత్రణ అధికారిని నియమించాలని లేదా గుజరాత్ తరహాలో ప్రాథమిక, ఉన్నత విద్యలకు నిర్ణీత ఫీజుల పరిమితిని అమలు చేయాలని సూచించారు.ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై స్పందిస్తూ... గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలని కవిత కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతి రావు కమిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్ల ధోరణిని అడ్డుకోవాలన్నారు. తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని విద్యాసంస్థలు వ్యాపారం చేస్తున్నాయని, దీనికి రాజకీయ నాయకులే మద్దతుగా నిలవడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్ నేత క్రిశాంక్ కు బెయిల్ మంజూరు

**కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ ఇంటి వద్ద దాడి చేశారనే కేసు**

**2024లో నమోదైన పాత కేసు**

**బెయిల్ మంజూరు చేసిన మేడ్చల్ కోర్టు**

బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసుల్లో ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాల్లోకి వెళితే... కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్ నివాసం వద్ద గొడవ పడ్డారనే ఆరోపణలపై పోలీసులు క్రిశాంక్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి అదనంగా, 2024లో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక పాత కేసులో కూడా పోలీసులు పీటీ వారెంట్ జారీ చేసి ఆయనను మేడ్చల్ కోర్టులో హాజరుపరిచారు. ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు పెట్టడం, అధికారులను దూషించడం వంటి అంశాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్న క్రిశాంక్, వీటిపై బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టులో విచారణ సందర్భంగా, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సెలవు రోజుల్లో కూడా పీటీ వారెంట్లు జారీ చేస్తూ తనను వేధిస్తున్నారని క్రిశాంక్ తరపు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ, నిబంధనల మేరకు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అంగన్‌వాడీలకు ఫోన్ల కొనుగోలులో జరిగిన అవకతవకలు, మంత్రులపై తాను చేసిన విమర్శల కారణంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని క్రిశాంక్ ఈ సందర్భంగా ఆరోపించారు.



# ఇకపై తన పాత్రల విషయంలో జాగ్రత్తగా ఉంటానన్న రాశి

ఒకప్పుడు తెలుగు తెరపై వెలిగిపోయిన హీరోయిన్ రాశి, ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సెకండ్ ఇన్నింగ్స్‌లో బిజీగా ఉన్నారు. తిరువీర్ హీరోగా నటించిన 'పాపం ప్రతాప్' సినిమా నిన్న (శుక్రవారం) విడుదలై మంచి ఆదరణ పొందుతున్న తరుణంలో, ఈ చిత్ర సక్సెస్ మీట్‌లో రాశి తన సినీ ప్రస్థానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా మహేశ్ బాబు హీరోగా వచ్చిన 'నిజం' సినిమాలో తాను చేసిన నెగెటివ్ షేడ్ ఉన్న పాత్ర గురించి ప్రస్తావిస్తూ.. "ఆ రోల్ అంత నెగెటివ్‌గా మారుతుందని నేను అస్సలు ఊహించలేదు" అని పేర్కొన్నారు. కేవలం ఒక నటిగా అన్ని రకాల షేడ్స్ చేయాలనే ఉద్దేశంతోనే ఆ సినిమాలో నటించానని చెప్పారు.ఇకపై తాను చేసే పాత్రల విషయంలో చాలా స్పష్టంగా ఉంటానని రాశి తెలిపారు. "'పాపం ప్రతాప్' దర్శకుడు నా కోసమే ఈ పాత్ర రాశానని చెప్పారు. పాత్రలో దమ్ముండి, అది ప్రేక్షకులకు నచ్చుతుంది అనుకుంటేనే గ్రీన్ సిగ్నల్ ఇస్తాను. అది పాజిటివా, నెగెటివా అన్నది నాకు ముఖ్యం కాదు" అని ఆమె వివరించారు. గోపీచంద్ విలన్‌గా మెరిసిన 'నిజం'లో రాశి చేసిన బోల్డ్, నెగెటివ్ పాత్ర అప్పట్లో పెద్ద సంచలనమే సృష్టించింది. మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత ఆమె ఒక మంచి హిట్ మూవీతో ప్రేక్షకులను పలకరించడం విశేషం.



# 'జైలర్-2' ఓటీటీ డీల్ 160కోట్లు?



సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం 'జైలర్-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జూన్‌లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'జైలర్' బాక్సాఫీస్ బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో ఈ సీక్వెల్‌పై మరింతగా అంచనాలు ఏర్పడ్డాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సంస్థ 160కోట్లకు కొనుగోలు చేసిందని తెలిసింది. ఇది ఇప్పటివరకు తమిళ సినిమా ఓటీటీ హక్కుల విషయంలో రికార్డని, రజనీకాంత్ సినిమాల్లో కూడా అత్యధికమని చెన్నై సినీ వర్గాలంటున్నాయి. చిత్ర నిర్మాణ సంస్థ సన్‌పిక్చర్స్‌తో ఇటీవలే అమెజాన్ ప్రైమ్ ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకుందని సమాచారం. 'జైలర్' తొలిభాగం దాదాపు 600కోట్లు వసూలు చేసింది. ఈ నేపథ్యంలో సీక్వెల్ బాక్సాఫీస్ పర్‌ఫార్మెన్స్‌పై ట్రేడ్ వర్గాలు నమ్మకంగా ఉన్నాయి. ఈ క్రేజ్ కారణంగానే అమెజాన్ ప్రైమ్ భారీ మొత్తానికి డిజిటల్ హక్కుల్ని కొనుగోలు చేసిందని అంటున్నారు. ఎస్‌జే సూర్య, రమ్యకృష్ణ, యోగిబాబు తదితరులు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, విజయ్ సేతుపతి అతిథి పాత్రల్లో కనిపించనున్నారు.

# ప్రాజెక్టులతో రాశీ ఖన్నా ఫుల్ బిజీ!


తెలుగులో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి రాశీ ఖన్నా ప్రస్తుతం బాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలతో దూసుకెళ్తున్నారు. దక్షిణాదిలో విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తూనే, హిందీలోనూ చేతి నిండా క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా మారారు. ప్రస్తుతం ఆమె ప్రముఖ దర్శకుడు అనీస్ బాజ్మీ తెరకెక్కిస్తున్న ఓ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా, రాశీ ఖన్నా కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ సెట్లోని సరదా క్షణాలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. సహనటి విద్యా బాలన్ తనకు ప్రేమగా ఓ బాక్స్ డోనట్స్ బహుమతిగా ఇచ్చారని, ఆ ఫొటోలను షేర్ చేశారు. "ఈ డోనట్స్ అందించిన స్వీటెస్ట్ విద్యా బాలన్ మ్యామ్‌కు థ్యాంక్స్" అంటూ తన పోస్టులో రాశీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రాశీ ఖన్నా నటించిన 'లుక్కే' అనే వెబ్ సిరీస్ మే 8న అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. 8 ఎపిసోడ్ల ఈ మ్యూజికల్ యాక్షన్ డ్రామా సిరీస్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషించారు. వీటితో పాటు షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిలతో కలిసి 'ఫర్జీ' సీజన్ 2లో, విక్రాంత్ మాస్సేతో 'తలాఖో మే ఏక్', ఆర్. మాధవన్‌తో 'బ్రిడ్జ్' వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు కూడా రాశీ చేతిలో ఉన్నాయి.

# 'మైసా' కోసం కసరత్తులు

'పుష్ప' ఫ్రాంఛైజీ, 'యానిమల్' 'ఛావా' చిత్రాలతో జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతుల్ని సంపాదించుకుంది అగ్ర నాయిక రష్మిక మందన్న. తాజాగా ఆమె 'మైసా' చిత్రంతో కెరీర్‌లోనే ఓ ఛాలెంజింగ్ రోల్‌ని పోషిస్తున్నది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో గిరిజన తెగకు చెందిన గోండ్ మహిళగా కనిపించనుంది రష్మిక మందన్న. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచాయి. ఈ సినిమాలోని యాక్షన్ ఘట్టాల కోసం రష్మిక మందన్న ప్రతిరోజూ 8 గంటల కఠోర శిక్షణ తీసుకుంటున్నది. అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండిలాంగ్ పర్యవేక్షణలో బ్యాంకాక్‌లో ఈ ట్రెయినింగ్ జరుగుతున్నది. 'మైసా' కథ విన్న తర్వాత పాత్ర కోసం తాను శారీరకంగా, మానసికంగా మరింత దృఢంగా కనిపించాలని రష్మిక నిర్ణయించుకుందని, యాక్షన్ ఘట్టాలన్నీ సహజంగా కనిపించాలనే లక్ష్యంతో బ్యాంకాక్‌లో స్టంట్స్, కంబాట్ ట్రెయినింగ్ తీసుకుంటున్నదని మేకర్స్ తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన పోస్టర్స్‌ను విడుదల చేశారు. త్వరలో కేరళలో 16రోజుల పాటు జరిగే కీలక యాక్షన్ షెడ్యూల్ కోసం రష్మిక మందన్న ఈ శిక్షణ తీసుకుంటున్నది. ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, నిర్మాతలు: అన్‌ఫార్ములా ఫిల్మ్స్, రచన-దర్శకత్వం: రవీంద్ర పులె.



# ఆధ్యాత్మిక కలయిక.. 'వాల్మీకి రామాయణం' కోసం జతకట్టిన ఇళయరాజా!




భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

# ఓరుగల్లు నుంచి స్వరప్రయాణం



సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న గ్రామీణ ప్రేమకథ 'గోదారి గట్టుపైన' చిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయమవుతున్నారు నాగవంశీ. సుభాష్‌చంద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా మే 8న విడుదలకానుంది. ఈ సినిమా గీతాలకు మంచి స్పందన లభిస్తున్నది. ఈ సందర్భంగా శనివారం చిత్ర సంగీత దర్శకుడు నాగవంశీ విలేకరులతో ముచ్చటించారు. 'మా స్వస్థలం హన్మకొండ. నాన్న సంగీతకారుడు. ఫ్లూట్, కీబోర్డ్ ప్లే చేస్తారు. మాకు సొంతంగా ఓ స్టూడియో కూడా ఉంది. నాన్న దగ్గరే కీ బోర్డ్ నేర్చుకున్నాను. షార్ట్‌ఫిల్మ్స్‌కి మ్యూజిక్ చేస్తున్నప్పుడు దర్శకుడు సుభాష్‌చంద్రతో పరిచయం ఏర్పడింది. అలా 'గోదారి గట్టుపైన' సినిమాకు అవకాశం దక్కింది' అన్నారు. కథానుగుణంగా సంగీత ప్రాధాన్యం ఉన్న చిత్రమిదని, ఓ రెట్రోసాంగ్‌ను సీనియర్ సింగర్స్ చిత్ర, యస్‌పీ చరణ్ ఆలపించారని, తాను కంపోజ్ చేసిన ట్యూన్‌ను వారు ప్రశంసించారని నాగవంశీ చెప్పారు. మొత్తం ఏడు పాటల్లో వేటికవే ప్రత్యేకంగా ఉంటాయని, స్వతహాగా తనకు మెలోడీస్ అంటే ఇష్టమని, స్వరరచనలో అదే తన బలమని తెలిపారు. 'ఇళయరాజా, రెహమాన్, మణిశర్మ, హారిస్ జైరాజ్‌లను స్ఫూర్తిగా తీసుకొని సంగీత ప్రయాణాన్ని ప్రారంభించాను. 'గోదారి గట్టుపైన' చిత్రం మంచి గుర్తింపును తీసుకొస్తుందనే నమ్మకం ఉంది'

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.